Regd. No: H/NL 18 | విడి ప్రతి 50 పైసలు | శుక్రవారం 13-8-76

మీ రైస్ మిలులకు
ఏనుగు మార్కు
రబ్బరు రోలర్లు
ఎల్లప్పుడూ వాడండి.
— డీలరు —
సాధు నారాయణరావు
అండ్ కంపెని
నెల్లూరు. ఫోన్ . 929

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 48 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 33

MODI
TERENE
SUITINGS
SHIRTINGS
DRESS MATERIALS

MODERN STORES
TRUNK ROAD
NELLORE.

# ఒకరి పోక - ఆర్గురి రాక!

ఆంధ్ర మంత్రివర్గ నిర్మాణం జరిగింది. ఊహాగానాలు గిహాగానాలకు ఆస్కారమే లేకుండా ఆకస్మికంగా మార్పులు చేసి కూర్చున్నారు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు. పాత మంత్రివర్గంలో శ్రీ పి. బసిరెడ్డిగారొక్కరు పోతే, ఆర్గురు కొత్తమంత్రులు ప్రవేశించారు. అందుచే మంత్రివర్గ సంఖ్య పెరిగింది; 26 మందితో వుండిన మంత్రివర్గం 31 కి పెరిగింది

శ్రీ చేబ్రోలు హనుమయ్య (గుంటూరు) క్యాబినెట్ హోదామంత్రిగా; సంజీవయ్య సతీమణి శ్రీమతి కృష్ణవేణి, వరకాల శేషావతారం (పశ్చిమ గోదావరి), పింగళి ధర్మారెడ్డి(వరంగల్ జి.ప. మాజీ ఛైర్మన్), రాయలసీమ అభివృద్ధిబోర్డు అధ్యక్షుడు కె.వి. నరసప్ప, యల్లా నారాయణస్వామి (పశ్చిమగోదావరి) స్టేట్ మంత్రులుగా నియమితులైనారు.

కొత్తగా మంత్రులైన ఆర్గురిలో ముగ్గురు ఎం. ఎల్. సి. లు, ముగ్గురు ఎం. ఎల్. ఎ. లు, ఎం. ఎల్. సి. లు ముగ్గురిలో మొన్న కొత్తగా వచ్చినవారు ఇద్దరు; హనుమయ్య శాసనసభనుండి ఎన్నికయ్యారు, శ్రీమతి కృష్ణవేణి నామినేట్ చేయబడింది. పశ్చిమగోదావరిజిల్లాకు ఒక్కసారి రెండు మంత్రిత్వాలు రావడం విశేషం. అంతే కాదు; సంజీవయ్యవర్గం (అది యిప్పుడు ముఖ్యమంత్రివర్గమేనేమో!) అదనంగా రెండుస్థానాలు పొందింది. మరో విశేషం- ఏ వి. వర్గానికికూడా ఈసారి ప్రాతినిధ్యం లభించినట్లు రాజకీయవర్గాలంటున్నవి. శేషావతారం, ధర్మారెడ్డి అవర్గీయులంటారు. రాజకీయవాదులు వర్గవిభజన చేస్తారుగాని, అసలు యిప్పుడు వర్గాలెక్కడివి? వెంగళరావుగారు సర్వాతీతులుగదా! ఈ మంత్రివర్గ మార్పులో చెప్పుకోవలసిన యింకొక గొప్ప విశేషం-ఇద్దరు మహిళలకు మంత్రివర్గంలో స్థానం లభించడం. ఇప్పటివరకు ఏఆంధ్ర ముఖ్యమంత్రీ ఒక్కసారి యిద్దరు స్త్రీలకు మంత్రిత్వం యివ్వలేదేమో!



గుర్తుగా తొలగింపబడిన ఒకేఒక మంత్రి
శ్రీ పి. బసిరెడ్డి

## మంత్రివర్గంలో ఆకస్మిక ప్రవేశ నిష్క్రమణలు

నరసప్పగారి మంత్రిత్వంతో ఖాళీ అయిన రాయలసీమ అభివృద్ధిబోర్డు అధ్యక్షత చిత్తూరు ఎం.ఎల్.సి. శ్రీ ఎన్. పి. వీరరాఘవులు నాయుడికి లభించింది.

ఈ మంత్రివర్గ మార్పులు చిన్న ఒక రాజకీయవాది అన్నాడుగదా-ఈ మార్పులు ఎవరికోసం? బసిరెడ్డిని వదిలించుకొడానికా? హనుమయ్యను తీసుకోడానికా? అని వ్యాఖ్యానించాడు. రెంటికోసం అనుకుంటే సరిపోతుంది! బసిరెడ్డి తీసివేత బహుకాలంగా నిల్వవున్నసమస్య; ఎప్పటికప్పుడు వెనక్కుపోతూవచ్చింది. హనుమయ్య ముఖ్యమంత్రికి సన్నిహితుడనే విషయం సర్వజనవిదితం. అవకాశంకోసం ఆలస్యం కావడమేకాక; సంజయ్‌గాంధీ సన్మానపు భారీ ఏర్పాట్లతో నాయకులందరినీ ఉక్కిరిబిక్కిరి చేసినప్పుడే హనుమయ్యగారికి మంత్రిత్వం ఖాయమని అందరూ అనుకున్నారు. మొన్న ఎం. ఎల్. సి. గా ఆయనపేరు వినవచ్చినప్పుడు ధృవపడిందనుకున్నారు. ఇప్పుడు ప్రత్యక్షంగానే చూడారు అంతేగాని బసిరెడ్డిగారి పోకగాని, హనుమయ్యగారి రాకగాని ఆశ్చర్యాన్ని కల్గించేవికావు!

ఈ మార్పులు బసిరెడ్డి హనుమయ్యల కోసమేననుకోడానికి మరో కారణం, వూహించిన మరికొన్నిమార్పులు జరగకపోవడం. ఉదాహరణకు; విశాఖజిల్లా మంత్రులిద్దరిమధ్య పోరు ఎక్కువైపోయిం

-కొరవ 6 వ పేజీలో


# బాబ్ కాక్ హేచరీస్ - చిత్తూరు

నెల్లూరు జిల్లా కోళ్ళ పెంపకందారులు ఈ క్రింది ప్రకటనను గమనించి
తగిన సహాయమును పొందవలసినదిగా ప్రార్థన.

మా వద్ద కోళ్ళను పొంది, వాటికి సంబంధించి ఎటువంటి సమస్యలకు
(Diseases, Growth, Production and Management Etc.,)
సలహాలకు మా తరఫున నెల్లూరులోనున్న టెక్నికల్ అడ్వైజరు

## డాక్టర్. యస్. సాంబశివరావుగారిని

నేరుగాగాని, ఫోన్ 1832 ద్వారాగాని, లేక ప్రభుత్వమువారి

## పౌల్ట్రీ మార్కెటింగ్ సెంటరు


వారితోగాని సంప్రదించవలసినదిగా ప్రార్థన.
అట్లు మావద్ద తగు సలహాలను పొందక, ఇతరులు కొంతమంది వాళ్ళ స్వలాభమునకు మా

## బాబ్ కాక్ కోళ్ళ పెంపకముదారులను

అనవసరపు సలహాలతో నష్టపరచుచున్నారు.
ఈ కష్ట, నష్టములకు మేము యేవిధముగానూ బాధ్యులముగాము.

డా. వి. సుందరనాయుడు (మేనేజింగ్ డైరెక్టరు)

# భూసంస్కరణలు చేసినంతమాత్రాన్నే సోషలిజంరాదు!



జిల్లా అభివృద్ధి మహాసభలను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి. జి. కాం. అధ్యక్షుడు ఆనం భక్తవత్సల రెడ్డి, సినీనటుడు నాగభూషణం, సభాధ్యక్షుడు డాక్టరు పి. మధుసూదనరావు.

'నెల్లూరుజిల్లా అభివృద్ధి మహాసభల'ను సరిక్రొత్తపేటలో 9 తేది ఉదయం నుంచి సాయంత్రందాకా సందడిగా జరిగిన సభలు సమావేశాలు ముఖ్యాలు ముఖ్యంగా సి. పి. ఐ. వారివే అయినా కేంద్రమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి, రాష్ట్రమంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్, మరికొందరు కాంగ్రెసువారు కూడా పాల్గొనడంతో వాటికి కొంత కాంగ్రెసువాసన, స్వతంత్ర్యహోదా లభించాయి! వ్యవసాయ [illegible] ఇరవైసూత్రాల పథకం జిల్లాలో ఎంతవరకు ఫలించింది, పేదసాదా ఏ సూత్రంవల్ల లాభపడ్డారు, వాటిలో మంచిచెడులు లోటుపాట్లు ఏమిటి? - వగైరా విషయాలను సమీక్షించుకోవడానికగ్గా ఏర్పాటైన ఈ 'మహాసభల'లో శాంతి సంఘీభావ సమితి, ఇస్కస్, ఇండో జి. డి. ఆర్, జి. కాం., జిల్లా కమ్యూనిస్టు సంఘం భాగస్వాములు.

ఉదయం సభను శ్రీ కెంచెం పురుషోత్తమరావు స్వాగతించారు; డాక్టరు పి. మధుసూదనశాస్త్రి అధ్యక్షించారు; జి. కాం. అధ్యక్షుడు శ్రీ ఆనం భక్తవత్సలరెడ్డి సభనుద్దేశించి మాట్లాడారు; కేంద్రమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి సభను ప్రారంభించారు.

ఆ వైనమాత్రాన మాట అటుంచి, ప్రాథమికంగా దేశంలో రావల్సిన మార్పులు, సమాజవ్యవస్థలో జరగాల్సిన మౌలిక విధానాలనుగూర్చి రఘునాథరెడ్డిగారు సిద్ధాంతపరంగా ప్రసంగించారు. సాధారణంగా ఆయన ఉపన్యాసాల్లోవుండే గందరగోళం ఈసారి లేకపోవడం విశేషం.

## జిల్లాఅభివృద్ధి మహాసభలో కేంద్రమంత్రి రఘునాథరెడ్డి

భూసంస్కరణలు, పారిశ్రామికాభివృద్ధి చేసినంతమాత్రాన్నే సోషలిజం వచ్చేసిందనుకోలేము; అవి పెట్టుబడిదారీదేశాల్లోనూ జరుగుతాయి. ఐతే అవి సమసమాజ నిర్మాణానికి దోహదం చేస్తున్నాయా లేదా, సగటుమనిషి జీవన ప్రమాణాలను పెంచుతున్నాయా లేదా - అన్నది కొలబద్ద. ఏ సంస్కరణ అయినా సాంఘిక ఆర్థిక వ్యవస్థలో మౌలికమైన మార్పులు తేవడానికి ఏవిధంగా ఉపకరిస్తుందన్నది ప్రమాణం. పారిశ్రామికాభివృద్ధి అమెరికాలో వియత్నాం ప్రజల ప్రాణాలను బలిగొనడానికి ఉపకరించింది; రష్యాలో దేశప్రజల అభ్యున్నతికి దోహదం కల్గించింది. భూసంస్కరణల ప్రధానోద్దేశం కర్షకయాజమాన్యాన్ని సృష్టించడంకాదు; సమష్టి వ్యవసాయ క్షేత్రాలద్వారా కొత్త సమాజాన్ని స్థాపించడం.

ఏ దేశంలో అయినా పెట్టుబడిదారీ విధానం వున్నంతకాలం ఆర్థిక సంక్షోభం తప్పదు. అందువల్లనే ఆ వ్యవస్థకు క్యాన్సర్ వ్యాధి పట్టింది; ఆ వ్యాధికి మందు సోషలిజం. సోషలిస్టు దేశాల్లో నిరుద్యోగంలేదు; గత రెండు దశాబ్దాలుగా ధరల పెరుగుదల లేదని ఐ. ఎల్. ఓ. డైరెక్టరు జనరల్ ప్రకటించాడు. మనదేశంలో ఈ ఏడు పబ్లిక్ సెక్టార్ద్వారా 350 కోట్లు లాభం వచ్చింది. సోషలిజంకు పబ్లిక్ సెక్టార్ మూలస్తంభం; ఐతే ఒక పబ్లిక్ సెక్టార్ ఏర్పడినంతమాత్రాన్నే సోషలిజం వచ్చినట్లుకాదు. సోషలిజంలో అదొక [illegible] మాత్రం. కేవలం పన్నులద్వారా వచ్చే ఆదాయంతో ఆర్థికాభివృద్ధి జరిగిపోతుందనుకోవడం పొరపాటు; పబ్లిక్ సెక్టార్ద్వారానే సోషలిస్టు సమాజం ఏర్పాటు కావాలి.

మనకు సంపూర్ణ ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవచ్చు కానీ, వీలైనంతవరకు మన కాళ్ళమీద మనం నిలబడగల్గాలి. అందుకు మనకు రష్యావంటి సోషలిస్టు దేశాలే సహాయం చేయగలవు కానీ పెట్టుబడిదారీ దేశాలు చెయ్యవు. సోషలిస్టు దేశాలతో సంబంధాలు, ఆర్థిక ఒడంబడికలు వుంచేనే ఏ దేశమైనా అభివృద్ధి చెందగలదన్నది చరిత్ర నేర్పిన గుణపాఠం.

దేశంలో సోషలిజం రావాలంటే ప్రజాస్వామిక శక్తులు ఏకంకావాలి; ప్రజాస్వామ్య విధానంద్వారా ప్రజల్లో చైతన్యం రావాలి. నక్సలిజంద్వారా దేశంలో సోషలిజం రావడానికి అవకాశం వుండదు; విధ్వంసాత్మకం జరగదు.


—ఇట్లా సైద్ధాంతికంగా సాగింది రఘునాథరెడ్డిగారి ఉపన్యాసం. శ్రీ పి. రామకోటయ్య చిరప్రసంగం; శ్రీ కె. వి. రమణయ్య వందనాలతో సభ ముగిసింది. తర్వాత ప్రతినిధులు [illegible] విడిపోయి చర్చలు జరిపారు. భూసంస్కర

—కొరకు 11 వ పేజీలో


మన రైతులు మెచ్చి, ఎన్నుకొనే

బాట్లిబాయ్ కంపెనీవారి

ఫీల్డు మార్షల్



5/6 H. P. & 7/8 H. P.

తయారీ:
పటేల్ మాన్యుఫాక్చరర్స్, రాజకోట్

సోల్ డిస్ట్రిబ్యూటర్స్:
బాట్లిబాయ్ అండ్ కంపెనీ, ప్రై. లి.
మద్రాసు - 600001.

ఆయిల్ ఇంజన్లకు,
మోటార్లు, పంపుసెట్లు మరియు ఇతర
పరికరములకు మమ్ము సంప్రదించండి.

నెల్లూరు జిల్లా డిస్ట్రిబ్యూటర్స్

జనతా ఇంజనీరింగు కంపెని

ఫోన్ - 877

(కెనరా బ్యాంకు ఎదురుగా)

15/201, బృందావనం - నెల్లూరు-524001

ప్రదర్శనాక్షేత్రఫలితాలు

# కొత్త మొలగొలుకు—

★ **30 శాతం అధిక దిగుబడి నిచ్చింది!**

★ **9672 రకం పదిహేనురోజులు ముందుగా కోతకువచ్చింది!**

★ **78 రోజులనారు నాటినా బల్క్ హెచ్-9 కంటే ఎక్కువ పండింది!**


**డి.వి.ఎస్. రాఘవేంద్రరావు**
నెల్లూరు-ప్రాంతీయ వరిపరిశోధనాస్థానం

నెల్లూరు మొలగొలుకులు బియ్యమునకు చాలా ప్రసిద్ధిగాంచినవి. మొలగొలుకుల బియ్యము చూడగానే నెల్లూరు గుర్తువస్తుంది. వరి పరిశోధనాస్థానము 1937 లో అనగా మద్రాసురాష్ట్రములో ఉండగానే స్థాపింపబడినది. అప్పటినుండి ఈ పరిశోధనా స్థానములో మొలగొలుకులను అభివృద్ధి పరుచుటకు కృషి జరుగుచున్నది. సన్న మొలగొలుకులు (Bcp 1), బుడ్డ మొలగొలుకులు (B p 2), కర్ర మొలగొలుకులు (Bcp. 6) మరియు బల్క్.హెచ్/9 అను రకములు ఈ పరిశోధనా స్థానము నుండి విడుదల చేయబడినవి. ఈ నాలుగు రకములు కూడ, ఉన్నరకములనుండి మంచి దిగుబడి నివ్వగల రకములు ఎంచి విడుదల చేయబడినవి మొక్క యొక్క లక్షణములలోను, వెన్ను పైరీతియుటను పట్టు రోజులలోను, ధాన్యము పొడవులోను ఈ నాలుగు రకములకు తేడాలు గలవు.

ఈ రకములన్నియు ప్రమాదకరమైన అగ్గితెగులు లేక మెడవిరుపు తెగులుకు తట్టుకొనలేక తక్కువ దిగుబడి నిచ్చుచున్నవి. బల్క్. హెచ్/9 అను రకము మాత్రము ఈ తెగులుకు చాల వరకు తట్టుకొన గలుగుటచే గత పది సంవత్సరములనుండి నెల్లూరుజిల్లాలో 95 శాతము భూమి లో సాగుచేయబడుచున్నది. కాని, అగ్గితెగులు తీవ్రముగ క్రొత్తజాతులను పుట్టించుటవలన యిప్పుడు ఈ రకము కూడ అగ్గితెగులుకు తట్టుకొనలేక తక్కువ దిగుబడి నిచ్చుచున్నది.

అందుచే అగ్గితెగులుకు తట్టుకొనగలుగు మొక్కలను తయారుచేయుట కొరకు 1965 వ సంవత్సరములో మన బల్క్. హెచ్/9 ను అగ్గితెగులుకు పూర్తిగా తట్టుకొనగలుగు మలేసియా రకము, బిల్లి కునింగ్‌తో సంకరపరిచి ఒకకొత్తరకమును సృష్టించుటకు కనీసము 7 సంవత్సరములు పడుతుంది. పైన సంకర పరిచిన వాటి నుండి 1972-73 లో నాలుగు మంచిరకము లను ఎంపికచేయుట జరిగినది. అవియే యు. ఎల్. ఆర్. 9671, 9672, 9673 మరియు 9674. ఈ నాలుగు రకములు 1972-73 నుండి వరి పరిశోధనా స్థానము నందు, మరియు రైతుల పొలములలోకూడ

—తరువాయి 10 వ పేజీలో

ఎరువు వేయగానే ఏపుగా పైరును మార్చి తక్కువ దిగుబడినిచ్చే ఎరువులకంటే

పైరుకు అన్ని దశలలోను సక్రమ పోషణ నిచ్చి, అధిక దిగుబడులనిచ్చే సుఫల 20:20/ 15:15:15 వాడుట లాభదాయకము.





సహకార సంస్థలు మార్కెటింగ్ ఫెడరేషన్, అగ్రో ఇండస్ట్రీస్ మరియు ఎఫ్.సి.ఐ. వారి డీలర్లవద్ద దొరుకును.

మార్కెటింగ్ విభాగము
**ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి.**
(కేంద్ర ప్రభుత్వ యాజమాన్య సంస్థ) ఆంధ్ర ప్రదేశ్ రీజనల్ ఆఫీస్
5-10-173 ఫతేమైదాన్ రోడ్, హైదరాబాదు-500 004

సుఫల

Kiron


# 'కథకళి'

అంజలి
కథకులను కవులవలె
కళ్యాణకారకులె
వారికిని మ్రొక్కవలె
ఓ కూనలమ్మా!

ఆద్యులు
"నన్నయ్య" కవనమ్ము
"చిన్నయ్య" కథనమ్ము
ఆద్యమ్ము, హృద్యమ్ము
ఓ కూనలమ్మా!

గణపతి స్తుతి
"చిలకమర్తి"ది కీర్తి
అతని "గణపతి" మూర్తి
తెలుగువారల స్ఫూర్తి
ఓ కూనలమ్మా!

తాజ్‌మహల్
కథల సామ్రాజ్యమును
"గాలివాన"ను
తాజమహలును చూడు
ఓ కూనలమ్మా!

శరచ్చంద్రికలు
అతనిపేరు "శరత్తు"
అతనిసాటి సకృత్తు
కథన మాతనిసొత్తు
ఓ కూనలమ్మా!

జ్ఞానపీఠాధిపతి
కవన వల్లులలోన
కథలు చెప్పుటలోన
"విశ్వనాథ"యె దాన
ఓ కూనలమ్మా!

బాపిబావ
"అడవి" చెప్పిన కథలు
అడవి పూవుల జతలు
అడవిలో వెన్నెలలు
ఓ కూనలమ్మా!

కథకసమ్రాట్
స్నిగ్ధములు మధురములు
"శ్రీపాద" సత్కథలు
శ్రీపాద రేణువులు
ఓ కూనలమ్మా!

అసమర్థుని చిత్రించిన సమర్థుడు
మనలోతు, మనయుకుకు
"త్రిపురనేని"కి దొరుకు
అతనికవి ముడిసరుకు
ఓ కూనలమ్మా!

మూర్తిగారన్న రాసిక్యం
మధురాతి మధురమ్ము
'మల్లాది' కథనమ్ము
రసికలోకైకమ్ము
ఓ కూనలమ్మా!

పేరు "బుచ్చి"ది కీర్తి దొడ్డది
కథల కళికి తురాయి
కథనమున మైలాయి
"నను గూర్చి కథ్రాయి"
ఓ కూనలమ్మా!

ధుంధురు
"చలము" పట్టిన కలము
జగతి కలిమిన చలము
తామె వదలెను గళము
ఓ కూనలమ్మా!

హేతువాది
వసయు చేయు వృష్టి
సామిక మ్మగు దృష్టి
పేరు "కొడవటిగంటి"
ఓ కూనలమ్మా!

## కూనలమ్మ పదాలు

ప్రాచీనగాథాలహరి
ప్రాతకాలపు కథలు
"పింగళి" త్రవ్విన సుథలు
కొలువు నేటికి దవులు
ఓ కూనలమ్మా!

ఇట్లావుండాలి ఇల్లాలు
"కాంతమ్మ"వలె వదలు
కొన్నటో ప్రతిపదము
చిని తుదిరిగి నిలుదు
ఓ కూనలమ్మా!

కాంతమ్మ—కూనలమ్మ
పదములకు నీరమ్మ
కథలలో కాంతమ్మ
సాటి మీకెవరమ్మ
ఓ కూనలమ్మా!

**'రసిక్'**

బారిస్టర్ ఫ్రమ్ మొగలితుర్రు
మొగలి తుర్రునబుట్టి
బారిస్టరైనట్టి
పార్వతీశము గట్టి
ఓ కూనలమ్మా!

ఫాదర్ ఆఫ్ పార్వతీశమ్
మొక్కపాటి యశమ్ము
'మొక్కపాటి' వశమ్ము
భళి! పార్వతీశమ్ము!
ఓ కూనలమ్మా!

ఆంధ్రాడెన్నిస్
మాట నవ్వులమడుగు
చేష్ట చిచ్చులపిడుగు
తెనుగువిడ్డడు 'బుడుగు'
ఓ కూనలమ్మా!

ముళ్ళపూడి రాధమ్మ
'బాపు' గీచిన భామ
'రమణ' వ్రాసిన రామ
'రాధ' బాగరువేమ
ఓ కూనలమ్మా!

అమరావతి "ది ఆంధ్రామాల్గుడి"
అంతరాత్మల వ్యథలు
అంతరంగపు సుథలు
'అమరావతి కథలు'
ఓ కూనలమ్మా!

సృజన
కండకల్గిన రచన
గుండెకల్గిన రచన
'రావిశాస్త్రి'ది సృజన
ఓ కూనలమ్మా!

కలం, హలం
'రాచకొండ' కలమ్ము
రేపినేయు హాలమ్ము
దనజనాళనకరమ్ము
ఓ కూనలమ్మా!

కథక గండరగండ
కథక గండరగండ
అన బిరుదు కెవరుండ
'రా. వి. శా.' వనుమండ
ఓ కూనలమ్మా!

స్వస్తి
సత్కథకు శుభమస్తు
కథకులకు జయమస్తు
పాఠకులకు శ్రీరస్తు
ఓ కూనలమ్మా!

—

# అవసరమైతే జి. ప. ఛైర్మన్‌కూ ప్రత్యక్ష ఎన్నికలు జరగవచ్చునట!

ఈవారం మంత్రుల రాకపోకల హడావుడి జాస్తిగావుంది. వివులంగా ముచ్చటించుకునే అవకాశంలేదు; ముక్తసరిగా ముగిస్తాము.

మనజిల్లా 'ఆరవైనూతాల ప్రణాళికా మంత్రి' పి మహేంద్రనాథ్‌గారి ఈనెల సమీక్షా సమావేశం 8 తేది గూడూరు సమితి ఆవరణలో జనసందోహంగా, అర్జీల ప్రవాహంగా జరిగింది. ఒక్క గూడూరే కాదు; కోవూరు, కావలి, ఆత్మకూరు తాలూకాలనుంచికూడా జనంవచ్చి మంత్రికి, జిల్లా అధికారులకు తమ కష్టనిష్టూరాలు చెప్పుకున్నారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎల్. జనార్దనరెడ్డి, శాసనసభ్యులు శ్రీ ఎల్. శ్రీనివాసులురెడ్డి, శ్రీ ఎం. నానాదాసు తమతమ ప్రాంతాలకు చెందిన రైతుల పేదల దుస్థితిని మంత్రికి వివరించారు.

ఉదయం హరిజనపాలెంలోని పొట్టి శ్రీరాములు పార్కులో మునిసిపల్ సామాజిక-కమ్-పాఠశాలా భవనానికి మహేంద్రనాథ్ పునాదిరాయి వేశారు. ఆ భవనం 20 సూత్రాల కార్యక్రమంలో వచ్చింది. దానికి డాక్టరు పి. ఆర్. రెడ్డి 5 వేల రూపాయలు విరాళమిచ్చారు; ఆయన్ను మంత్రి సన్మానించారు.

సభను కలెక్టరు శ్రీ సి. అర్జునరావు అధ్యక్షించారు. గూడూరుకు ద్వితీయనేతి పథకం కావాలని జనార్దనరెడ్డి కోరారు; నీటి కరువునుగూర్చి కాసు ప్రభుత్వానికి తెలియజేశానని, త్వరలో చీఫ్ ఇంజనీరు వచ్చి పరిశీలన చేస్తానన్నారని తెలిపారు. కలెక్టరుపార్థసారథిగారి హయాంలో పేదలకు మంద బయలులో పట్టాలిచ్చారని; ఆ స్థలం వారి కింతదాకా స్వాధీనం కాలేదని; రైతులను సామరస్యంగా ఒప్పించి పేదలకు భూములు

## నలుగురు మంత్రుల ముచ్చట్లు

యిప్పించాలని జనార్దనరెడ్డి కోరారు. గూడూరు టౌన్లోని అన్నివార్డుల్లో ఖరవై ముప్పైయ్యేళ్ళుగా ప్రభుత్వస్థలాల్లో నివసిస్తున్నవారికి పట్టాలిప్పించాలని; మురికివాడల్లో వయోజన విద్యాకేంద్రాలను స్థాపించాలని శ్రీ ఎల్. శ్రీనివాసులురెడ్డి సూచించారు.

మునిసిపల్ స్పెషలాఫీసరు శ్రీ బి. బూశన్న, మాజీ కౌన్సిలరు శ్రీ గౌస్‌బాషా ప్రసంగించినాక డాక్టరు కె సీతారామయ్య వందనాలు చెల్లించారు.

మార్కెటు యార్డుకు చిల్లకూరు పెట్రోలు బంకుపెద్ద స్థలాన్ని మంత్రి చూచారు; అదే అనువుగా వుందన్నారు.

చిత్రవధ ఉదంతంతో వార్తల కెక్కిన తుమ్మూరు మజరా నరసారెడ్డి కండ్రిగలో 9 తేది మహేంద్రనాథ్ గిరిజనులకు ఇళ్ళ, నాయుడుపేట సిండికేట్ బ్యాంకు వారి అప్పులు యిచ్చారు; హాతుడి భార్యకు సాంఘిక సంక్షేమ శాఖనుండి రు 2000 లు యిచ్చారు; తుమ్మూరు హరిజన గిరిజనులకు పట్టాలు పంచారు.

. . .

గునుపాటి సన్మానసభ కోసం వచ్చిన స్పీకరు శ్రీ రేబాల దశరథరామరెడ్డి, మంత్రులు శ్రీ ఉకలావు లక్ష్మణదాసు, శ్రీ సాగి సూర్యనారాయణరాజు, శ్రీ దామోదరం మునుస్వామి 8 తేది వేదగిరి నరసింహస్వామిని దర్శించుకొన్నారు. ట్రస్టుబోర్డు అధ్యక్షుడు శ్రీ దువ్వూరు చంద్రశేఖరరెడ్డి మంత్రులను అలయమర్యాదలతో స్వాగతించారు.

వ్యాసన్నంకి గోవిందరాజస్వామి ఆలయోద్ధరణకు విరాళాలిచ్చిన వారిపేర్ల ఫలకాన్ని మంత్రి సాగిరాజుగారు ఆవిష్కరించారు.

నరసింహస్వామి కొండమీద కొత్తగా ఒక కళ్యాణమంటపం, డైనింగ్‌హాలు, రెండు కాటేజిలు కట్టించారు; వాటికి అన్నవరం దేవస్థానం 10 వేలు, శ్రీ దువ్వూరు చంద్రశేఖరరెడ్డి 15 వేలు, శ్రీ పి. రామసుబ్బారెడ్డి 8 వేలు యిచ్చారట; మిగతా 67 వేలూ దేవస్థానం భరించిందట. ఆ క్రొత్త కట్టడాలను స్పీకర్ శ్రీ ఆర్. డి ఆర్. ప్రారంభించారు; డైనింగ్ హాలుకు శ్రీ

—కొరవ 11 వ పేజీలో

# "గునుపాటి మంత్రికావాలి!"

"గునుపాటి రామచంద్రారెడ్డి మంత్రి కావాలి"— ఇది మేనకూరు గోపాలకృష్ణారెడ్డి కోరిక (వ్యాగాడవాంఛ అన్నా అనవచ్చునేమో!); మంత్రి ఉకలావు లక్ష్మణదాసుగారి ఆకాంక్ష; మంత్రి సూర్యనారాయణరాజుగారి ఆశీస్సు; మంత్రి దామోదరం మునుస్వామిగారి అపేక్ష!

పాతఎమ్మెల్సీ పదవికి కొత్తగా ఎన్నికైన శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డిని ఇరవైఒక్క సభ్యులు ఆరితేరు సంఘం 8 తేది కస్తూరిదేవి విద్యాలయావరణంలో సన్మానించిన సభలో దాదాపు ప్రతి ఉపన్యాసకుడూ ప్రస్తావించిన విషయం అది. గునుపాటిని, ఆయనతోపాటు స్పీకరు శ్రీ రేబాల దశరథరామరెడ్డిని, ముగ్గురు మంత్రులను కాశ్మీరు శాల్వాలతో కప్పి, చేతికి పెత్తనపుకర్రలందించి (?) సన్మానించిన మేగోరె-మనజిల్లాలకు ఏదో చిన్న మంత్రిపదవివుందికానీ కాబినెట్ మంత్రిత్వం లేదు; కాబట్టి రామచంద్రారెడ్డికి మంత్రిపదవి యిస్తే-ఏ మధ్యతరహా నీటివనరులశాఖ వంటిదైనా యిస్తే- ఆయనెంతో లోకకళ్యాణానికి పాటుపడగలడని ఒక ఫీలర్ వదిలారు.

తర్వాత లక్ష్మణదాసుగారు గునుపాటి గుణగానంచేస్తూ-మంత్రి పదవిదేముంది? దానిపాటికదే తప్పక వస్తుందని ఆకాంక్షించారు. గునుపాటి అహంలేని వ్యక్తి; మాటలు తక్కువ. మంత్రులెవ్వరి ఏదీ అడగడు. ఆయన తన పలుకుబడినుపయోగించి జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి అయ్యేట్లుచూడాలి—అన్నారు లక్ష్మణదాసు.

సభను అధ్యక్షించిన శ్రీ ఆర్ డి ఆర్. మంత్రిత్వంమాట ఎత్తలేదుకానీ గునుపాటిని బహావా అభినందించారు; ముఖ్యమంత్రికి ఆయనపట్లవున్న గౌరవాభిమానాలవల్లనే ఈ పదవి వచ్చిందన్నారు. శాసనసభ్యుల్లో

## సన్మాన సభలో ఆకాంక్షలు, ఆశీస్సులు

తాను చెప్పినట్లు నడచుకునేవారు గునుపాటి రామచంద్రారెడ్డి, పెళ్ళకూరు రామచంద్రారెడ్డిలని; పెళ్ళకూరు తమ అందరితో కలసి రాకపోయినా తన మాటమీద గురుత్వం వున్నవాడని; ఒకవేళ మంత్రి పదవి తనకు, గునుపాటికి మధ్యవుంటే తనకే యివ్వమని గునుపాటి చెప్తాడని ఆర్. డి ఆర్ అంటుంటే, వేమూరెడ్డి రామచంద్రారెడ్డి సభలోంచి 'ఇద్దరూ చెప్తారుసార్' అని ఒక సవరణ ప్రతిపాదించాడు. స్పీకరు దాన్ని త్రోసివేస్తూ, 'లేదు; నేను చెప్పింది విశదంగా ఆలోచించుకోవాలి' – అన్నారు నవ్వులమధ్య.

—కొరవ 11 వ పేజీలో



శుభాగమనం! శుభారంభం!

నెల్లూరులో టెలివిజన్

*

నెల్లూరీయులకు తొలిసారిగా టెలివిజన్‌ను పరిచయం చేస్తున్నాము! ఇది అపూర్వావకాశం!

★ ★



TELERAD

రేడియో అండ్ టి. వి. సెంటర్

14, చెంచురామానాయుడు బిల్డింగ్స్, నెల్లూరు-524001.

1976 అగస్టు 11 తేది రాత్రి 7 గంటలకు ప్రారంభమైన మా షోరూములో

"టెలిరాడ్" టెలివిజన్స్, రేడియోలు, ట్రాన్సిస్టర్లు; "విజయ్" ఐరన్స్, ఫ్యాన్లు

అందంగా, ఆకర్షణీయంగా అలంకరించాము.


ఒకసారి రండి! టెలివిజన్ కొనండి! కార్యక్రమాలను ఆనందించండి!

# Associated Marketing Agencies


**AMA HOUSE, SHAPOOR BAGH, 5-9-86-1, A & B CHAPAL ROAD**


**HYDERABAD-500001**

## శుభాకాంక్షలతో



criterion AMA 3351 A





TO THE NEWLY OPENED EXCLUSIVE

**TELERAD Radio, T.V. & Vijay® Home Appliances**

# SHOW ROOM

## రేడియో అండ్ టి. వి. సెంటర్

చెంచురామానాయుడు బిల్డింగ్సు - నెల్లూరు-1.

ఫోను: ౬౬ 956.

# 7 వ వర్ధంతి

(ఆగస్టు 10 తేది)

సందర్భంలో



ప్రేమ సౌజన్యాలతో,
ఔదార్యగుణ సంపదతో
చిరుతప్రాయాన్నే సర్వ
ప్రియత్వాన్ని సంపాదించుకున్న

# పొన్నలూరు శ్రీనివాసులురెడ్డి
# పవిత్ర స్మృతికి

నెల్లూరు తాలూకా కొమరికలో 40 వేల రూపాయల వ్యయంతో
నిర్మింపబడిన సమితి ప్రాథమికోన్నత పాఠశాల భవనాన్ని

## అంకితం గావిస్తున్నాము

ఇట్లు

పాఠశాల భవన నిర్మాణసంఘం, గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు (కొమరిక)



Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)